కేదారినాథ్ అలంకరణలో ఉమామహేశ్వరుడు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారం శివాలయనగర్, శివాహిల్స్‌లోని ఉమామహేశ్వర ఆలయంలో శివరాత్రి జాతర మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారు భక్తులకు కేదారినాథ్ అలంకరణలో దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్‌గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

– దుండిగల్, మార్చి10

అల్లాపూర్ ఎస్‌హెచ్‌వోగా బాధ్యతలు చేపట్టిన వెంకట్‌రెడ్డిని ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న అల్లాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పులిగొల్ల శ్రీనివాస్ యాదవ్ , తదితరులు

– అల్లాపూర్, మార్చి10

సమస్యలు పరిష్కరించకుంటే.. నిరాహారదీక్ష చేస్తా

- రాజకీయాల కోసం ప్రజలను ఇబ్బందిపెట్టొద్దు
- సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్‌పల్లిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 10 : ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే నిరాహారదీక్ష చేసేందుకు సిద్ధమని.. రాజకీయాల కోసం ప్రజలను ఇబ్బందిపెట్టొద్దని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన పలు అసోసియేషన్ నేతలు, ప్రజలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేండ్ల కాలంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో దీర్ఘకాలిక ప్రజా సమస్యలన్నింటినీ పరిష్కరించానని, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకున్నానని తెలిపారు. అధికారులతో సమీక్షలు నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరించానన్నారు. వేసవికాలం వచ్చిందంటే తాగునీటి కొరత లేకుండా ఏర్పాట్లు చేశామని, వర్షాకాలంలో ముంపు సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. స్థానిక సమస్యలను మాజీ సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించుకుని నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేశానని తెలిపారు. కాగా.. ఇటీవల రాష్ట్రంలో అధికార పార్టీ మారడంతో కూకట్‌పల్లిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా రాజకీయాల కోసం పాకులాడుతున్నారని తద్వారా ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు.. అభివృద్ధి వేరని.. అభివృద్ధి పనుల విషయంలో రాజకీయాలు వద్దన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే ప్రారంభించిన రోడ్లు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని పూర్తి చేయించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిస్తానని అవసరమైతే ప్రజల కోసం నిరాహార దీక్ష చేయడానికి సిద్ధమన్నారు. గత ఎన్నికల్లో భారీ మెజార్టీని అందించిన ప్రజలకు రుణపడి ఉంటానని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ వెంగళరావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, ఎస్సీసెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, ఆయా కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ నేతలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.



కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న పద్మానగర్ ఫేజ్- 2 సంక్షేమ సంఘం సభ్యులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

జీడిమెట్ల, మార్చి 10 : సమస్యలు పరిష్కరించాలని పలు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు ఆదివారం వేరువేరుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ఆయన నివాసంలో కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాలు అందజేశారు.

- కుత్బుల్లాపూర్ డివిజన్, పద్మానగర్ ఫేజ్ -2 నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడు డి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, కోశాధికారి సంజీవ్ కుమార్, సలహాదారుడు మురళి, ఉపాధ్యక్షులు నాగేశ్వర్ రావు, విక్రమ్ పిలై, దుర్గాప్రసాద్, మల్లారెడ్డి, శ్రీనివాస్ జైన్, సంయుక్త కార్యదర్శి గణేశ్, తదితరులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు.
- జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రుద్ర అశోక్ అధ్వర్యంలో పాపిరెడ్డినగర్, దేవమ్మబస్తీ వాసులు ఆదివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు ఎమ్మెల్యేను కోరారు.
- చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ సంక్షేమ సంఘం సభ్యులు సమస్యలను పరిష్కరించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం అందజేశారు. మినీ వాటర్ ట్యాంకు బాగు చేయుట, అంతర్గత సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన పలువురు

దుండిగల్,మార్చి 10 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ పార్టీసభ్యులు, ప్రజలు, సంక్షేమ సంఘాల నేతలు ఆదివారం ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద కలిశారు.ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా,సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

- ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండలం గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశా లల యాజమాన్యాల సంఘం (క్యూఎంఆర్ఎస్ఎంఏ) నూతన కార్యవర్గ సభ్యులు ఆదివారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ,మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజును శంభీపూర్ రాజును కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ .. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ శివయ్య, వైస్‌చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ జిల్లా కో ఆప్షన్ సభ్యుడు వరప్రసాద్, నూతన అధ్యక్షుడు చింతల మహేశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి సీహెచ్ గోవర్ధన్‌రెడ్డి, సభ్యులు నందారెడ్డి, రాజులు, ఆర్ఎన్ చారి, శ్యామల్ రావు, రాజేశ్, లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండలం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం నూతన కమిటీ సభ్యులు

ఘనంగా మహిళా దినోత్సవ సంబురాలు

కొండాపూర్, మార్చి 10 : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మియాపూర్‌లోని అతిథి బాంకెట్ హాల్‌లో తెలంగాణ ఆల్ ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ (టాపా) ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ హరి ఎప్పనపల్లి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి అన్ని విధాలుగా అండగా నిలిస్తే ప్రతి రంగంలో ఉత్తమ ఫలితాలను సాధిస్తారన్నారు. అనంతరం పలువురు మహిళలను టాపా ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సీహెచ్ భద్ర, సత్య నారాయణ, డాక్టర్ పీ శంకర్, వీ సంజీవ, రజియా హుస్సేన్ ఖాన్, శివరామక్రిష్ణ ఆచార్య, టీ రామా, విమల, డాక్టర్ రాధా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానించిన మహిళలతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

మహిళలు సత్తా చాటుతున్నారు..

మియాపూర్ , మార్చి 10 : విద్య, ఉన్నత ఉద్యోగాలు సహా ఆయా రంగాల్లో మహిళలు రాణిస్తూ తమ సత్తా చాటుకుంటున్నారని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తూ చైతన్యానికి ప్రతీకలవుతున్నారన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డివిజన్ పరిధిలోని ఎంఎల్ఎన్ గార్డెన్స్‌లో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా రంగాలకు చెందిన మహిళలను కార్పొరేటర్ సన్మానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ.. మహిళలను తక్కువచేసి చూడవద్దని, సదా గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలపై అకృత్యాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థిక రాజకీయ శక్తిగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి :కార్పొరేటర్ శ్రీకాంత్

స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్‌ను సన్మానిస్తున్న ఏఎస్‌రాజునగర్, జేపీనగర్ వాసులు

మియాపూర్ , మార్చి 10 : జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన తనపై మరింత బాధ్యత పెరిగిందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. నగర వాసుల సమస్యలతో పాటు వారి అవసరాలను సమావేశంలో ప్రస్తావించి పరిష్కరించే గొంతుకగా పని చేస్తానన్నారు. స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన శ్రీకాంత్‌ను డివిజన్ పరిధిలోని ఏఎస్‌రాజునగర్, జేపీనగర్ కాలనీ వాసులు ఆదివారం కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజల్లో ఉండి వారి అవసరాలను గుర్తించి.. వాటిని ఎప్పటికప్పుడు కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అత్యంత ప్రధానంగా ఎస్ఆర్‌డీపీ ద్వారా ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలను సూచిస్తానని, వాటిలో జాప్యం లేకుండా అమలులోకి తెచ్చేలా కృషి చేస్తానని శ్రీకాంత్ పేర్కొన్నారు. నగర ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా బాధ్యతాయుతమైన పాత్రను నిర్వర్తిస్తానని శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా రాజయోగా 88వ వార్షికోత్సవం..

వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో సుఖ్ శాంతి భవన్ రాజయోగా మెడిటేషన్ కేంద్రంలో రాజయోగా ఓ శాంతి సంస్థ 88వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్, సంస్థ ప్రతినిధులు సరోజినీ, జ్యోతి, పార్టీనేత వెంకటేశ్వర్‌రావుతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగాతో మానసిక ప్రశాంతత, సాత్విక భావన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు భాషిపాక యాదగిరి, కల్పన ఏకాంగ్ గౌడ్, ముకన్న, వెంకన్న , సూర్యారావు, వెంకటస్వామి, దుర్గా, కిషన్ రావు పాల్గొన్నారు. – మియాపూర్ , మార్చి10

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

అల్లాపూర్ డివిజన్ , గాయత్రినగర్ గణేశ్ మండపంలో ఆదివారం పార్థివ్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కార్పొరేటర్ సబీహాబేగం హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. రక్త, కంటి పరీక్షలు, డైట్ కౌన్సెలింగ్‌తో పాటు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి వైద్యపరీక్షలు నిర్వహించి.. మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, సంజీవ, రమణ, లక్ష్మి, అమ్ములు, తదితరులు పాల్గొన్నారు.

– అల్లాపూర్, మార్చి 10

మహిళలకు వండర్ ఉమెన్

అవార్డుల పంపిణీ

మహిళలకు అవార్డులను అందిస్తున్న సినీ నటులు నాగమణి, శ్రీలు, పూర్ణశాంతి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 10 : కేపీహెచ్‌బీ కాలనీ లూలూ మాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీహస్తినా మహిళా మండలి, లూలూ మాల్ ఆధ్వర్యంలో ఆయా రంగాల్లో విశిష్ట సేవలందించిన మహిళలకు లూలూ వండర్ ఉమెన్ అవార్డులను అందజేశారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ వేడుకలకు స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఎస్పీ శిరీషారాఘవేంద్ర, పీఎఫ్ కమిషనర్ డి.జె.కె. పావణి, సినీ నటులు నాగమణి, శ్రీలు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎర్రం పూర్ణశాంతి గుప్తా లు హాజరయ్యారు. సమాజంలో సగమైన మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఆయా రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న 31 మంది మహిళలను అవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో లూలూ మాల్ రీజినల్ మేనేజర్ సలీమ్ హసన్, మాల్ మేనేజర్ అబ్దుల్ ఖదీర్, పలువురు మహిళలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం ..

బాలాజీనగర్ డివిజన్, ప్రగతినగర్‌లోని శ్రీసాయి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2013-14 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులంతా సమావేశమై నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆటపాటలతో సందడిగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 10

ఆకట్టుకున్న కథక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు

సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో నృత్యకారుల ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో భాగంగా శ్రీదేవి నాట్యాలయ గురువులు శ్రీదేవి శిష్య బృందం కూచిపూడి నృత్యాలతో అలరించగా, వారణాసి, మేధా గణేశ్, మేఘ నగరధ్‌లు కథక్ నృత్య ప్రదర్శనలతో అలరించారు. వారాంతపు సెలవుదినం కావడంతో నగరవాసులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు శిల్పారామం నిర్వాహకులు తెలిపారు.

– కొండాపూర్, మార్చి 10

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

జీడిమెట్ల, మార్చి 10 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మికుల ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు చిన్నారావు డిమాండ్ చేశారు. ఆదివారం షాపూర్‌నగర్‌లోని ఉషోదయా టవర్స్‌లోని రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా ఆదం బాబు, సముద్రాల యాదగిరి, కోశాధికారిగా జాజుల వెంకటేశ్వర్లు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా మధుసూదన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోకల నగేశ్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వాసుదేవరెడ్డి, సంపత్ రెడ్డి పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తోకల నగేశ్ రెడ్డిని సన్మానిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు చిన్నారావు, తదితరులు

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి..

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఆదివారం కూకట్‌పల్లి, మియాపూర్ , మూసాపేట, తదితర ప్రాంతాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. మహిళా హక్కుల కోసం ధీర వనితగా సావిత్రిబాయి పోరాడారని , ఉపాధ్యాయురాలిగా మహిళా చైతన్యానికి కృషి చేస్తారని పలువురు అన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ/ మియాపూర్, మార్చి 10

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రి బాయి పూలే వర్ధంతిని మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

కూకట్‌పల్లిలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కూకట్‌పల్లి జనసేన ఇన్‌చార్జి ప్రేమ్‌కుమార్, కొల్లా శంకర్, మహేశ్, ప్రసాద్, అంజి, వెంకటస్వామి, రంగబాబు, రాజు, వెంకటేశ్, వెంకటేశ్వర్‌రావు, సుబ్బు, కిరణ్, శేఖర్, మురళి, తదితరులు

మూసాపేటలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ వర్కింగ్ చైర్మన్ తూము వినయ్‌కుమార్ , తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాశెట్టి నర్సింగరావు, జిల్లా అధ్యక్షుడు హరికృష్ణ, ఎల్లారావు, కర్క పెంటయ్య, ఎల్లేశ్, వెంకటేశ్, రాము, మహేశ్, యాకయ్య తదితరులు తదితరులు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో

కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 10 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) కింది విధంగా ఉన్నాయి.

టమాట రూ.11, వంకాయ రూ.35, బెండకాయ 45, పచ్చి మిర్చి 65, బజ్జి మిర్చి 50, కాకరకాయ 38, బీరకాయ 35, క్యాబేజి 25, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 33, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 25, క్యాప్సికం 60, ఆలుగడ్డ 24, కీరా 32, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ (1) 18, కందగడ్డ 60, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, చింతకాయ 65, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 45, ముల్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 18, గుమ్మడికాయ 35, నిమ్మకాయలు(12) 55 నుంచి 60, మునగకాయ(1) 5 నుంచి 6, పచ్చి బఠాని 50, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 140, వెల్లుల్లి 200, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు సోమవారం ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్ లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

చలివేంద్రాల ఏర్పాటు.. అభినందనీయం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 10 : వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ శిల్పా ఎవెన్యూ కాలనీలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వేసవికాలంలో ఎండ తీవ్రతను తట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ ఎక్కువగా తాగునీటిని తీసుకోవాలన్నారు. పక్షులు, మూగ జీవాల కోసం ఇంటి పరిసరాల్లో నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. సాటి మనుషుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసిన వారిని అభినందించారు. కార్యక్రమంలో ప్రభాకర్, ఉదయ్, రాజేశ్, గంగిరెడ్డి, వెంకట్, నారాయణరెడ్డి, రవి పాల్గొన్నారు.